క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ రామ్‌నగర్ ఫీడర్ పరిధిలో మిర్యాలగూడ రోడ్డు, దారుషాషకాలనీ, భారత్ గ్యాస్ ఏరియా, శంష్‌నగర్, బీటీఎస్ కాలనీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

ఖర్గే సభకు తరలిన కాంగ్రెస్ నేతలు



సభకు వెళ్తున్న నాయకులు

నల్లగొండ: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్వహించిన సభకు శుక్రవారం నల్లగొండ నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి వాహన ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు తహసీల్దార్ బదిలీ

చండూరు : చండూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న కిరణ్మయి బదిలీ అయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ నిర్మలకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించి శుక్రవారం ఆమె రిలీవ్ అయ్యారు. కిరణ్మయి దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో కార్యనిర్వహణ అధికారిగా బదిలీపై వెళ్లారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: నేరడ గ్రామానికి చెందిన వడ్డెపల్లి సైదులు(42) గురువారం వ్యవసాయ పొలంలో ప్రమాదవశాత్తు మూర్ఛ వచ్చి మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డెపల్లి శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

బొప్పారం పాలసంఘం చైర్‌పర్సన్‌గా భాగ్యమ్మ

కేతేపల్లి: మండలంలోని బొప్పారం గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పాలక వర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్‌పర్సన్‌గా గుండగోని భాగ్యమ్మ, డైరెక్టర్లుగా సుంకరి కేశయ్య, బట్ట మల్లమ్మ, తండా సైదులు, దుర్గం యాదయ్య, పుత్తోజు శ్రీరాములు, మల్లయ్య, శీను మురళి, దుర్గం ప్రకాష్, తిరుపతి వీరయ్య ఎన్నికయ్యారు.

స్వచ్ఛ సర్వేక్షన్ పనుల పరిశీలన

చండూరు : స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో భాగంగా ఉడుతలపల్లి గ్రామంలో చేసిన పనులను స్వచ్ఛ సర్వేక్షన్ అధికారి అశోక్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఇంకుడు గుంతలు, స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లు, చెత్తను వేరుచేసే విధానం, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మిషన్ కో ఆర్డినేటర్ మొయినొద్దీన్, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీఓ మాధవరెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి నర్సింహ పాల్గొన్నారు.

చిరు ధాన్యాల పంటలు సాగు చేయాలి

మునుగోడు: రైతులు చిరు ధాన్యాలు సాగుచేయాలని చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ సూచించారు. శుక్రవారం మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామ రైతు వేదికలో క్లస్టర్ పరిధిలోని రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. అనంతరం పలువురు రైతులకు ఉచితంగా కంది విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీఏ వేణుగోపాల్, ఏఓ పద్మజ, ఏఈఓ యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం



సత్యరాజును సన్మానిస్తున్న ఎంఈఓ

నార్కట్‌పల్లి: మండలంలోని ఏపీ లింగోటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఆదిమల్ల సత్యరాజు ఇటీవల ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా సత్యరాజును శుక్రవారం నార్కట్‌పల్లి ఎంఈఓ కుకుట్ల నరసింహరాజు సన్మానించారు. ఆదిమల్ల మణిరాజు, బాజా మురళి, ఆస్మా పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

మర్రిగూడ : మేటిచందాపురం పరిధి ఇందుర్తి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి పాల్గొన్నారు.

శిథిలావస్థలో పాఠశాల భవనం

- పెచ్చులూడి ప్రమాదకరంగా మారిన తరగతి గదులు
- చిన్నపాటి వర్షానికే కురుస్తున్న శ్లైనం
- తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య



రామలింగాలగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం

తిప్పర్తి : చిన్నపాటి వర్షానికే తరగతి గదులు కురుస్తుండడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అప్పుడప్పుడు పైకప్పు పెచ్చులూడి పడుతుండడంతో ఏ క్షణం ఏం జరుగుతుందోనని ఆ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు భయం గుప్పిట్లో కాలం వెళ్లదీస్తున్నారు. తిప్పర్తి మండలంలోని రామలింగాలగూడెం ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవలే కురుస్తున్న చిన్నపాటి వర్షానికే తరగతి గదులు కురుస్తుండడంతో విద్యార్థులను ఆరు బయట కూర్చోబెడుతున్నారు. పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు సక్రమంగా లేవు. ప్రహరీ లేక ఇబ్బందులు పడుతున్నారు.

ఖాళీ అవుతున్న విద్యార్థులు

రామలింగాలగూడెం ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతుల వరకు ఉంది. పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో పది సంవత్సరాలుగా ఆ పాఠశాలను మూసి వేశారు. ప్రజాప్రతిధుల సహకారంతో తిరిగి పాఠశాలను గత సంవత్సరం ప్రారంభించారు. పాఠశాలలో సుమారు 15 మంది వరకు విద్యార్థులు చేరారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, బడిబాటలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యాసంవత్సరం ప్రారంభంలో 18 నుంచి 20 మంది విద్యార్థులు చేరినప్పటికీ పాఠశాల భవనం సక్రమంగా లేకపోవడంతో ప్రస్తుతం నలుగురు విద్యార్థులు మాత్రమే మిగిలారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పాఠశాల భవనం కురిసి పైకప్పు పెచ్చులూడుతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయపడి తమ పిల్లలను అందులో నుంచి తీసేసి మళ్లీ ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారు. దీంతో మళ్లీ పాఠశాల మూతపడే స్థితికి చేరుకుంటోంది. గ్రామంలోకి ప్రైవేటు స్కూల్ బస్సులు రావొద్దంటు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పటికీ పరిస్థితులు బాగాలేక తిరిగి ప్రైవేటు వైపు విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు. పాఠశాలకు పక్కా భవనం నిర్మించి విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



పెచ్చులూడిన పైకప్పు

ప్రతిపాదనలు పంపించాం

రామలింగాలగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, అదనపు తరగతి గది కావాలని జిల్లా విద్యాధికారికి నివేదిక పంపించాం. నిధులు మంజూరైన వెంటనే నూతన తరగతి గదుల నిర్మాణం చేపడతాం.

– నర్సింహనాయక్, తిప్పర్తి ఎంఈఓ

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కేతేపల్లి : ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కేతేపల్లి మండలంలోని బొప్పారం శివారులో మూసీ డ్యాం దిగువన గల బీసీ బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. నూతన భవనాల నిర్మాణంలో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి, ప్రిన్సిపాల్ ధనమ్మ తదితరులు ఉన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

చిట్యాల: మండలంలోని సుంకెనపల్లి గ్రామ శివారులో కాళేశ్వరం కాలువ విస్తరణలో భాగంగా నిర్మించిన బ్రిడ్జిని రోడ్డుకు కలుపుతూ మొరంతో నింపి వాహనాల రాకపోకలకు వీలుగా మార్చాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులుగౌడ్ డిమాండ్ చేశారు. సుంకెనపల్లి గ్రామ శివారులో కాళేశ్వరం కాల్వపై నిర్మించిన బ్రిడ్జిని శుక్రవారం సీపీఐ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాల్వపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసినప్పటికీ రోడ్డుకు కలుపుతూ మొరంతో నింపకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, సీమ అంజయ్య, కేతరాజు అంజయ్య, పామనుగుళ్ల శివ, గ్రామస్తులు సైదులు, రమేష్, నర్సింహ, కిషన్ పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు



ఖలీల్‌ను సన్మానిస్తున్న ఎస్‌ఐ, పోలీస్ సిబ్బంది

మునుగోడు: మునుగోడు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహించి ఇటీవల ఎస్‌ఐగా పదోన్నతి పొంది రాచకొండ కమిషనరేట్‌కు బదిలీ అయిన ఖలీల్‌ని శుక్రవారం మునుగోడు పోలీసులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఎస్‌ఐ ఇరుగు రవితోపాటు సిబ్బంది ఆయనకు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలని ధర్నా



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

చిట్యాల: పట్టణంలోని పదో వార్డులో ఎల్లమ్మ గుడి వద్ద 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చిట్యాల పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు చికిలంమెట్ల అశోక్ మాట్లాడుతూ పదో వార్డులో విద్యుత్ లోఓల్టేజీతో ఇళ్లలోని విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయని అన్నారు. 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరై నెలలు గడుస్తున్నా ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించడంతో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో బీజేపీ నాయకులు కన్నెబోయిన మహాలింగం, గంజి గోవర్ధన్, జయారపు రామకృష్ణ, కంచర్ల శంకర్‌రెడ్డి, సుంచు శ్రీను, పాలకూరి వెంకటేశం, లతీఫ్, గాదె శ్రీహరి, కట్ట ఆంజనేయులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌వీ, డీవైఎఫ్‌ఐ నాయకుల అరెస్టు

గట్టుప్పల్ : హైదరాబాద్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పర్యటన సందర్భంగా ముందస్తుగా గట్టుప్పల్ మండలంలోని బీఆర్‌ఎస్‌వీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై విడిచిపెట్టారు. అరెస్టయిన వారిలో ఖమ్మం రాజశేఖర్, అయోధ్య, రుద్ర, దుబ్బాక కుమార్, చెరుపల్లి రమేష్ ఉన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: నిరుద్యోగ జేఏసీ పిలుపు మేరకు చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా ఉండేందుకు చిట్యాల మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ యువజన విభాగం, డీవైఎఫ్‌ఐ నాయకులను ముందస్తుగా చిట్యాల పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి, డీవైఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డెగాని మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు జిట్ట రమేష్, మండల అధ్యక్షుడు పంది నరేష్, ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, బూరుగు గోపికృష్ణ, గోలి సాయికిరణ్ తదితరులున్నారు. డీవైఎఫ్‌ఐ నాయకుల అరెస్టును మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య ఖండించారు.

కేతేపల్లి మండలంలో..

కేతేపల్లి: జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సచివాలయ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్వీ నాయకులను శుక్రవారం ఉదయం కేతేపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీఆర్‌ఎస్వీ నాయకులు వంటల చేతన్, మట్టిపల్లి నాగరాజు, లింగంపల్లి సతీష్, దుర్గం శ్రవణ్‌కుమార్, పెరిక అరుణ్, ప్రశాంత్, పరుశురాములు, మహేష్, సైదులు, సురేష్ తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి మండలంలో..

నార్కట్‌పల్లి: చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులను శుక్రవారం నార్కట్‌పల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్‌గౌడ్, నడింపల్లి నరేష్ యాదవ్, వాడపల్లి నవీన్, బోయపల్లి సాయి కుమార్‌లు ఉన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



నల్లగొండ టౌన్ : బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు

నల్లగొండ టౌన్: ఈ నెల 9న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, నరసింహ, కేఎస్ రెడ్డి, డి.వెంకన్న, ఎండీ.సలీం, దండంపల్లి సత్తయ్య, అద్దంకి నరసింహ, నగేష్, మల్లయ్య, మైనుద్దీన్, సుంకిశాల వెంకన్న, సాగర్, అయోధ్య, అశోక్, అవుట రవీందర్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌లో పాల్గొనాలి

ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్‌లో ప్రజలు పాల్గొనాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారంనాడు స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో కొమురయ్య వర్ధంతి సభలో పాల్గొని వారు మాట్లాడారు. పాలడుగు నాగార్జున, ప్రభావతి, గంజి మురళీధర్, పి.నర్సిరెడ్డి, ఎండీ.సలీం, దండెంపల్లి సత్తయ్య, సైదులు, అనురాధ, తుమ్మల పద్మ, కోట్ల అశోక్ రెడ్డి, పరిపూర్ణ చారి, రవి పాల్గొన్నారు.

మర్రిగూడ: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఆశా వర్కర్లతో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మట్టం భాగ్యమ్మ, జంపాల తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఈ నెల 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశావర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ మండల అధ్యక్షురాలు చెవుగోని ధనలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి భూపతి రేణుక, చెరుకు జానకి, మంగమ్మ, పుష్ప, భారతి, సంధ్య, శోభ తదితరులు పాల్గొన్నారు.

వారాహి శరన్నవరాత్రి ఉత్సవాలు

రామగిరి(నల్లగొండ): నీలగిరి ధర్మశాస్త అయ్యప్ప ఆలయంలో శుక్రవారం వారాహి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో చండీ హోమం, కుంకుమార్చన, వారాహి యాగం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ వ్యవస్థాపకుడు పెన్నా సుబ్రహ్మణ్యశర్మ, బీరవెల్లి గోపాల్‌రెడ్డి, భిక్షారెడ్డి, మాజీ కౌన్సిలర్లు చిన్నాల అలివేలు, జానయ్య మాదగోని భవాని, గణేశ్ పాల్గొన్నారు



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఏఈఓల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టూటౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలో రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్‌కు గ్రాడ్యుయేట్ ఏఈఓలు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ శాఖలో 10 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని, పదోన్నతులు కల్పించకపోవడంతో తమకు అన్యాయం జరుగుతోందని ఏఈఓలు వివరించారు. తమకు పదోన్నతులు కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరారు. అదేవిధంగా తమ సమస్యలపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఏఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలకూరి యాదగిరిగౌడ్, ఏఈఓ వాహిద్ తదితరులు ఉన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



మునుగోడు : కొమురయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



చిట్యాల : నివాళులర్పిస్తున్న నాయకులు



నకిరేకల్ : నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ: పట్టణంలోని బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి హౌసింగ్ కార్పొరేషన్ పీడీ పి.రాజ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.

నల్లగొండ టౌన్: సీపీఐ జిల్లా కార్యాలయంలో కొమరయ్య వర్ధంతి నిర్వహించారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పబ్బు వీరస్వామి, కెఎస్ రెడ్డి, జిల్లా యాదయ్య, పాల్గొన్నారు.

నకిరేకల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం నకిరేకల్‌లో సీపీఎం నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, యానాల కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్, పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు, బచ్చుపల్లి ప్రకాశ్‌రావు, ఒంటిపాక కృష్ణ, స్వరూప పాల్గొన్నారు.

చిట్యాల: పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, అర్రూరి శ్రీను, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, బొద్దు బాబురావు పాల్గొన్నారు.

కేతేపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా కొమురయ్య చిత్రపటానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, కోట లింగయ్య, వంగూరి వెంకన్న, వెంకటరాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : దొడ్డి కొమురయ్య వర్ధంతిని గట్టుప్పల్ మండల కేంద్రంలో సీపీఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, పట్టణ శాఖ కార్యదర్శి కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, రాములు, శంకరయ్య పాల్గొన్నారు.

మునుగోడు: దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో మునుగోడులో నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలోని కొమురయ్య విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, కార్యవర్గ సభ్యులు బి.లాలు, బండమీది యాదయ్య, ఈదులకంటి కైలాస్‌గౌడ్, ఉప్పునూతల రమేష్, బి.శంకర్, బెల్లం శివయ్య, కురుమర్తి ముత్తయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ: దొడ్డి కొమురయ్య వర్ధంతిని మర్రిగూడ సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, ఈదుల భిక్షంరెడ్డి, జక్కల అంజయ్య, ఎరుకుల యాదయ్య, ఎండీ.నజీర్, మాదగోని నరసింహ, అల్వాల నరసింహ, లపంగి రవి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి



నల్లగొండ: రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నల్లగొండ: రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి ఎస్పీ శరత్ చంద్ర పవార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, డీసీఆర్‌బీ సీఐ శ్రీను, ఆర్‌ఐ సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా రోశయ్య జయంతిని నల్లగొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, మారగోని నవీన్‌గౌడ్, అల్లి సుభాష్‌యాదవ్, కత్తుల కోటి, వజ్జ రమేష్‌యాదవ్, మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: రోశయ్య జయంతి వేడుకలను మర్రిగూడ ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి ఎంపీడీఓ జి.చినమునయ్య నివాళులర్పించారు. సూపరింటెండెంట్ యాకుబ్, సీనియర్ అసిస్టెంట్ పార్వతి, జూనియర్ అసిస్టెంట్ శ్రీదేవి పాల్గొన్నారు.

చండూరు : రోశయ్య జయంతిని చండూరు ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి ఎంపీడీఓ యాదగిరి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ మాధవరెడ్డి, సూపరింటెండెంట్ నర్సింహ, కార్యదర్శులు పాల్గొన్నారు.

తిప్పర్తి : రోశయ్య జయంతిని తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అల్తాఫ్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, మంగమ్మ, ఏపీఓ శిరీష పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

మర్రిగూడ: మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, సామాజికవేత్త వల్లంల సంతోష్‌యాదవ్ శుక్రవారం రూ.25వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా



ధర్నా చేస్తున్న కేవీపీఎస్ నాయకులు, విద్యార్థులు

నల్లగొండ టౌన్: బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థులకు నల్లగొండ పట్టణంలోని అల్ఫా పబ్లిక్ స్కూల్ యాజమాన్యం పుస్తకాలు ఇవ్వకుండా ఒంటరిగా కూర్చోబెడుతోందని ఆరోపిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ బుక్స్ ఇవ్వకుండా దళిత విద్యార్థులను పాఠశాల యాజమాన్యం వేరుగా కూర్చోబెడుతున్నారని ఆరోపించారు. కలెక్టర్ స్పందించి స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం పట్టణ కార్యదర్శి గాదె నరసింహ, మండల కార్యదర్శి బొల్లు రవీంద్రకుమార్, బండారు శంకర్, కత్తుల శివ, టి.రవితేజ, రాజు, పేర్ల నరసింహ, కట్టా నవీన్, జి.శ్రవణ్, వెంకటేష్, నాగరాజు, ఎం.రజిత, మేడిపల్లి పల్లవి, అరుణ, మేడిపల్లి లక్ష్మీ జానయ్య, పి.కొండయ్య పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



మొక్క నాటుతున్న ఆలయ చైర్మన్ వెంకట్‌రెడ్డి

కనగల్: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రేణుకా ఎల్లమ్మ ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం దర్వేశిపురం (పర్వతగిరి) ఆలయం వద్ద పలు రకాల మొక్కలను నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలయ ఈఓ అంబటి నాగిరెడ్డి, ధర్మకర్తలు సీహెచ్ నగేష్‌గౌడ్, నవీన్ గౌడ్, ఎస్.బాబు, నరేష్, రాజు, సైదులు, దుర్గమ్మ, అంజయ్య, వెంకన్న, ప్రభాకర్, శంకర్‌రెడ్డి, నాగాచారి ఆలయ అర్చకులు శ్రవణ్ కుమారాచార్యులు, గాదె దామోదర్ రావు, ఉమామహేశ్వరరావు, చొల్లేటి శ్రీనివాస్, సిబ్బంది జె చంద్రయ్య, నాగరాజు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం నల్లగొండ ట్రాన్స్‌కో ఎస్‌ఈ అయితగోని వెంకటేశ్వర్లు– అనురాధ దంపతులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి వేద ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిదేటి వెంకట్ రెడ్డి, ఈఓ అంబటి నాగిరెడ్డి పాల్గొన్నారు.

బెల్లం, పటిక స్వాధీనం

మర్రిగూడ : మర్రిగూడ మండలం వెంకేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకేపల్లితండాలో నాటుసారా తయారు చేస్తున్నారని సమాచారం మేరకు శుక్రవారం ఎస్‌ఐ మునగాల కృష్ణారెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా జటావత్ దశరథ పొలం వద్ద మూడు లీటర్ల నాటుసారా, 2 క్వింటాళ్ల బెల్లం, పది కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. దశరథపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది శంకర్‌రెడ్డి, వాహీద్, శ్రీనివాస్, హుస్సేన్, సైదులు, కోటేష్ ఉన్నారు.

ఉద్యోగాల కల్పనలో విఫలం

మునుగోడు: రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మునుగోడులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆయన వెంట బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఓడిగి స్వామి, పెరమాండ్ల రాము, దోటి సాయి కుమార్ తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీలో సర్వే

నల్లగొండ టౌన్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే చేసి మాట్లాడారు. ఆస్పత్రిలో సరిపడా సిబ్బందిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు ఆకిటి లింగమ్మ, బుజ్జమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.